విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర -ఏలూరు : ఏలూరు జిల్లా దెందులూరులో ఈనెల 25వ తేదీన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ విచ్చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పలు సూచనలు జారీ చేశారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. తొలుత దెందులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

దినేష్ సూర్యకు డాక్టరేట్

విశాలాంధ్ర-ఏలూరు: మదర్ తెరిసా వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ దినేష్ సూర్యకు పాండిచ్చేరికి చెందిన ప్రముఖ జి హెచ్ పి విశ్వవిద్యా లయం సామాజిక సేవలో డాక్టరేట్ ప్రకటించింది. గురువారం ఆహ్వా నంతో పాటు, డాక్టరేట్ సంబంధిం చిన ఉత్తర్వులు విడుదల చేసింది. అంధులకు పరీక్షలను వ్రాయించడం, పనులు చేసుకునే ఆడపిల్లలకు ఉచితంగా విద్య అందించడం, ప్రతి నెల ఆహారం పంపిణీ , వికలాంగులకు సహాయ సహకారాలు అందించడం తదితర అంశాలలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించడం కారణంగా డాక్టరేట్ ఇచ్చినట్లు కమిటీ ప్రకటించింది. ఈనెల 25న తమిళనాడు, పాండిచేర్లకు చెందిన ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయ అధికారులు డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ సూర్యను మదర్ తెరిసా సొసైటీ అదనపు డైరెక్టర్ పొలిమేర కిరణ్, డిప్యూటీ డైరెక్టర్ చిరంజీవి, పలువురు అభినందించారు.

రఘునాథస్వామి ఆలయ రికార్డుల దగ్ధం

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: నూజివీడు మండలం, గొల్లపల్లి శ్రీరఘునాథ స్వామి ఆలయ రికార్డులను గుర్తు తెలియని అగంతకులు బుధవారం రాత్రి కార్యాలయం లోనే దగ్ధం చేశారు. ఎప్పటిలాగానే గురువారం ఉదయం విధులకు హాజరైన ఈవో విశ్వేశ్వర రావు తాళాలు పగలగొట్టి, రికార్డులు దగ్ధం చేసి ఉండటం గమనించారు. వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్ఐ టి.రామకృష్ణతో కలిసి ఆలయ కార్యాలయం గదిని పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు. సిసి ఫుటేజ్ ని పరిశీలించి అగంతుకులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు. గొల్లపల్లి రఘునాథ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని నిర్వహించే వేడుకలకు అధికారులు టెండర్లు పిలిచారు. ఈనెల 21వ తేదీన పరిశీలనకు ఒకే టెండర్ రావడంతో తిరిగి షార్ట్ టెండర్లు పిలిచారు. ఈనెల 23వ తేదీన షాట్ టెండర్లు పరిశీలించాల్సి ఉండగా ముందు రోజు రాత్రి రికార్డులు దగ్ధం కావడం కావడం పట్ల గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబరాన్నంటిన వీర పేరంటాలమ్మ జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర -ఉండి : ఉండి మండలం వెలివర్రు గ్రామదేవత శ్రీవీర పేరంటాలు అమ్మవారి 70వ వార్షికోత్సవ జాతర మహోత్స వాలు ఉగాది పర్వదిన మైన బుధవారం నుండి ఆలయ కమిటీ చైర్మన్ రంగరాజు ఆధ్వర్యంలో అంబ రాన్ని అంటేలా ఘనంగా ప్రారంభమ య్యాయి. ముందుగా నడింపల్లి సీతారామరాజు అన్న పూర్ణమ్మ దంపతులచే కలశ స్థాపన జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు, డిసిసిబి చైర్మన్ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పివిఎల్ నరసింహరాజు, ఉండి మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజు, ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివ రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ పొత్తూరి వెంకటేశ్వరరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుగ నాగరాజు లను ఆలయ కమిటీ వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించి సన్మానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీవీర పేరంటాలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు గ్రామ ప్రజ లందరి పైనే కాకుండా ఉండి నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని గ్రామ ప్రజలందరూ పాడిపంట లతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెన్మెత్స అంజనీదేవి, ఉప సర్పంచ్ ముదునూరి శ్రీనివాస్ రాజు, నాయకులు ముదునూరి కొండరాజు, కల్లేపల్లి సతీష్ రాజు, రుద్రరాజు సంజీవ రాజు, ముదునూరి వీర్రాజు, గొట్టుముక్కల జానకిరామరాజు, వేగేసిన మహేష్ రాజు, దిలీప్ రాజు, టీడిపి, వైసిపి, జనసేన పార్టీ నాయకులు తో పాటు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మతోన్మాత శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం : దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. గురు వారం స్థానిక సిపిఐ కార్యాలయం కపర్తి భవన్లో ఏరియా విస్తృత కౌన్సిల్ సమావేశం కర్రి సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ దేశ ప్రజల తలలపై లక్షల భారం మోపారని, ఇది ప్రజా స్వామ్య పాలనకు వ్యతిరేకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలను ప్రకటించి వాటినే అమలు చేయడం తప్ప ప్రజల సౌకర్యాలను పట్టించుకోవడంలేదని, ప్రజా వ్యతిరేక పాలన అవలంబిస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక, కర్షక, దళిత, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయలేదని, ప్రజా ఉద్యమాలను అణగ గదొక్కడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా కన్వీనర్ మండల నాగేశ్వరరావు ,వుల్లింకల జయకృష్ణ, తూము సత్యనారాయణ, తాటికొండ గంగాభవాని, వద్దాది మేరీ, కర్రీ సోమేశ్వరరావు, చంద్రు భగవద్గీత, తదితరులు మాట్లాడారు.

దేవదాయ ధర్మదాయ శాఖ

టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా , పెదపాడు మండలం, కొత్తముప్పర్రు గ్రామంలో వేంచేసి యున్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన ముప్పర్రు గ్రామంలో సర్వేనెం.179లో గల య.2-64ట్లు, సర్వేనెం.355/1లో గల య.1-50ట్లు భూమి సేద్యము చేసుకొనుటకు గాను 2023-24 నుండి 2025-26 వరకు సర్వేనెం.365, 634, 635లలో గల య.3-57ట్లు చెరువులో చేపలు పెంపకం చేసుకొనుటకు ది.01.04.2023 నుండి ది.31.03.2026 వరకు అనగా 3 సంవత్సరములకుగాను దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున దేవస్థానము వద్ద ది.01.04.2023వ తేది శనివారం ఉదయం.గం.11-00లకు టెండరు-కమ్-బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు ధరావతుగా రూ.5,000/-లు చెల్లించి పాటలో పాల్గొన వలసినదిగా కోరుచున్నాము. మిగతా షరతులు పాటకాలమందు చదివి వినిపించబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

కొత్తముప్పర్రు
ది.22-03-2023

ఇట్లు
మేనేజింగు ట్రస్టీ

భీమవరంలో

ఏలూరులో

సమసమాజ స్థాపనకు యువత ఉద్యమించాలి

వాడవాడలా భగత్‌సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర -భీమవరం: దేశానికి స్వాతంత్ర్యం తో పాటు కుల, మతాలకతీతంగా దోపిడీ, పీడన, ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు చిరు ప్రాయంలోనే తమ జీవితాలను ఉరికంభాలకర్పించారని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా గురువారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భీమారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడచినా పేదరికం, దారిద్ర్యం, సామాజిక అసమానతలు కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. భగత్ సింగ్ ఆశించిన సమసమాజ స్థాపన సాధనకు యువత ఉద్యమించాలని, అమరవీరుల ఆత్మ బలిదానాలు వృధా కానివ్వరాదన్నారు. సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధనలో భగత్ సింగ్ వీరోచితంగా పోరాడి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన యోధుడని నివాళులర్పించారు. సీపీఐ భీమవరం

చింతలపూడిలో

తణుకులో

వేలేరుపాడులో

మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశభక్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. సీపీఐ నాయకులు మల్లుల శ్రీనివాస్, వై.వి.ఆనంద్, నాగిడి శాంతమూర్తి, ఆకల రాము, నానాజీ, సత్యనారాయణ తదిత రులు భగత్ సింగ్ కు నివాళులర్పించారు.

ఏలూరులో : పాలకుల అవకాశవాద రాజకీయాలు, నిరుద్యోగం, యువత వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని ఏఐవైఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పూర్వ అధ్యక్షులు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా ఆర్.ఆర్. పేట స్ఫూర్తి భవన్ (సిపిఐ కార్యాలయం)నుండి రామచంద్రరావు పేట రాయల్ టీ సెంటర్, సుబ్బమ్మ దేవి స్కూలు మీదుగా చేపల తూము సెంటర్లోని భగత్ సింగ్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి మన్నవ కృష్ణ చైతన్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నతనం నుంచి దేశ స్వాతంత్ర కాంక్షలు కలిగి ఉన్నారని బ్రిటిష్ వారి నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలని నిరంతరం ప్రయత్నం చేసేవారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలర్పించారని కొనియాడారు.వారి స్ఫూర్తిని ప్రేరణను నేటి యువతరం తీసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు పోరాడిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశ స్వాతంత్ర్య ఫలాలను అన్ని వర్గాలకు అందించడానికి సమ సమాజ స్థాపనకు సోషలిస్టు వ్యవస్థకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాల నుండి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. ప్రభు త్వాలు అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న విధానాలపై ఉద్యమించాలని అదే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు చేసిన పోరాటానికి అసలైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు తెర్లపు శ్రీను, మావూరి విజయ,బల్ల కనకదుర్గా రావు, భజంత్రి శ్రీను,పోలా భాస్కర్,సాయన అబిలాష్, ఉప్పులూరి కేశవ, కొండేటి విక్రమ్, గొర్లి స్వాతి, బుగ్గల ప్రభాకర్, గేదెల నాగేశ్వరరావు ఇమ్మంది వెంకటేష్, లావేటి భవాని, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట గ్రంథాలయంలో : భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే బ్రిటిష్ ముష్కరులచే ఉరి తీయబడిన విప్లవ వీరులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల పోరాటాల స్ఫూర్తితో దేశ విచ్ఛిన్నకర మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సిపిఐ, యువజన సంఘ కార్యకర్తలు సమరశీల పోరాటలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం నాడు స్థానిక కొత్తపేట బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయం వద్ద సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ, ఏఐవైఎఫ్, కొత్తపేట శాఖలు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పతకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పార్థసారథి ఆవిష్కరిం చారు. భగత్ సింగ్ చిత్రపటానికి పార్థసారథి బండి వెంకటేశ్వరరావు తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో దేశ పౌరులందరికీ సామాజిక న్యాయం, విద్యా ,వైద్యం, ఉపాధి దక్కాలని దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టారని బండి వెంకటేశ్వరరావు తెలిపారు. దేశ సమైక్యత, సమగ్రతను, లౌకిక వ్యవస్థను కాపాడటం కోసం సిపిఐ, ఏఐవైఎఫ్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు చింతల సూర్యనారాయణ, రెడ్డి నాగేశ్వరరావు, కొత్తల రాము, గేదెల నాగేశ్వరరావు, ఎస్.సంజీవరావు, పోలా భాస్కర్, కనకం జగన్, పాల బలరాం, యర్రా వెంకటేశ్వర్లు, పాల జగ్గారావు, సిపిఎం నాయకులు బొమ్మి సింహాచలం, బి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : దేశంలో జరుగుతున్న మతోన్మాద, మత విద్వేషాలు, కులాల మీద దాడులు, భావ ప్రకటన స్వేచ్ఛను భరించడం, వీటిపై అభ్యుదయ, లౌకికవాదులు ఐకమత్యంగా భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల కమిటీ విజ్ఞప్తి చేసింది.భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 92వ వర్ధంతి సభ సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది. సభలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి ఫుల్లారు సోమశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నాయని అన్నారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు జంగా రామచంద్రారెడ్డి, బోడ వజ్రం పూలమాల వేశారు. సభలో సిపిఐ నాయకులు దొంత కృష్ణ, ఎస్ కె.జానీ ఇస్తరాకుల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి తొర్లపాటి రాజు, రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, మావూరి సత్యనారాయణ, ప్రజానాట్యమండలి కళాకారుడు సరిపెల్లిని బాబు విప్లవ గీతాలు ఆలపించారు.

తణుకులో :దేశ స్వాతంత్య పోరాటంలో అశువులు బాసిన భగత్ సింగ్, రాజ్ గురు , సుఖ్ దేవ్ ల ఆశయ సాధనకు విద్యార్థులు, యువత పోరు సాగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి. అప్పలస్వామి, సిపిఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు పిలుపు నిచ్చారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల 92వ వర్ధంతిని పురస్కరించుకొని తణుకు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ , సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక వేంకటకృష్ణ థియేటర్ కూడలిలో వున్న భగత్ సింగ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి. అప్పలస్వామి, బొద్దాని నాగరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన వీరులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లని కొనియాడారు. ఈ వీరులు త్యాగాలు ముఖ్యంగా విద్యార్థులు యువత మరిచిపోకూడదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుబ్బల వేంకటేశ్వరరావు, బండి సత్యనారాయణ, బొద్దాని కృష్ణ చైతన్య, పుగాకు ఆదినారాయణ , బొద్దాని మురళి , ఏఐఎస్ఎఫ్ నాయకులు యు. మురళి తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో : సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 92వ వర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో విద్యార్థులు, యువత ముందుకు సాగాలని సూచించారు.భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టన్ని అమలు చేయాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సన్నెపల్లి సాయిబాబు, కారం దారయ్య, కరటం వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంగాల గంగరాజు, మండల నాయకులు భీమరాజు, సోడే సత్తిబాబు, పిడిగల వెంకటేశ్వర్లు, మహిళ సమాఖ్య మండల కార్యదర్శి సోడే రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

భీమవరంలో కాగడాల ప్రదర్శన : దేశానికి స్వాతంత్ర్యం,సమ సమాజం తీసుకురావడానికి చిన్న వయసులోనే ఎన్నో పోరాటాలు చేసి భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురులు తమ ప్రాణాలను బలిదానం చేశారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు అన్నారు. అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం భీమవరంలో చినరంగనిపాలెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాలాలజపతిరాయ్ పై పోలీసుల లాఠీఛార్జి, జలియన్ వాలా బాగ్ మారణకాండ విప్లవ కారులను కలచి వేశాయన్నారు. బ్రిటిష్ వారి పై ప్రతీకార చర్యల తో పాటు స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటం చేశారని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆకల రాము, వై.వి.ఆనంద్, పోతుల యాకోబు, పాలా త్రిమూర్తులు, బి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

వేంద్రలో : భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.లక్ష్మీపతి అన్నారు. గురువారం వేంద్రలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పాలకులవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ నాగేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, బాలచందర్, పాలా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ, ఏఐవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటమే సరైనదని భావించి అదే మార్గంలో వీరోచితంగా పోరాడి 23 సంవత్సరాల వయస్సులోనే ఉరికొయ్యను ముద్దాడిన విప్లవ యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని, ఆయనతోపాటు సహచర ఉద్యమకారులు రాజ్ గురు, సుఖదేవ్ లు కూడా లాహోర్ జైల్లో ఉరి తీయబడ్డారని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్ కె బాజీ, లక్క లక్ష్మణరావు, ఎస్. గిరి, వెలగల నాని, మట్ట రామకృష్ణ, రాంబాబు, గూదే శ్రీను, షేక్ ఖాసిం, అయినపర్తి మహేష్, వెలగల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ చింతలపూడిశాఖ ఆధ్వర్యంలో : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ స్వతంత్ర ఉద్యమకారుల ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద పాలకపక్షాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్య, వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి తొర్లపాటి రాజు అన్నారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 92 వర్ధంతి సందర్భంగా ఏఐ వైఎఫ్ చింతలపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నుంచి కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 1931 మార్చి 24న వీరి ముగ్గురిని ఉరితీయాలని తీర్పు ఇచ్చిన దానికంటే ఒక రోజు ముందే 23వ తేదీనే భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవులను ఉరితీసారని అన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడి వీర మరణం పొందిన భగత్ సింగ్ సుఖదేవ్ రాజు గురు ఉద్యమ స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాడాలన్నారు. కాగడాల ప్రదర్శనలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, పద్మ, కార్యదర్శి ఎస్ కె .జానీ, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు తొర్లపాటి బాబు, ఏఐవైఎఫ్ నాయకులు వడ్డే రామారావు, బత్తుల రఘు, బొంతు నవీన్, బొల్లవరపు విజయ్ శేఖర్,సత్య వరప్రసాద్, అంబేద్కర్, ముత్తా కార్తికేయ కంప సాయి నాగేశ్వరరావు, అప్పారావు, కే వీరయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో కాగడాల ప్రదర్శన

వేంద్రలో

కొయ్యలగూడెంలో

చింతలపూడిలో కాగడాల ప్రదర్శన

పాస్‌పోర్టు పోయినది

జాలెం రాణి, తండ్రి : ధర్మారావు, డోర్ నెం. 9-7-11/1రు, గాంధీనగర్, గునుపూడి, భీమవరం మున్సిపల్ ఏరియా, ప॥గో॥జిల్లా అనునేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది.05.02.2023 న నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.K3771917రు గల పాస్‌పోర్టు ఒక కవరులో పెట్టుకుని జిరాక్స్ నిమిత్తం మా ఇంటి వద్ద నుండి గునుపూడి వీరమ్మ పార్క్ వద్దకు వస్తుండగా దారి మధ్యలో పడిపోయినది. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

CHANGE OF NAME

I, Guduri Rangamma, W/o. Bokka Vinayakudu, R/o. D No. 9-1-1/1, Opposite S.L.V. Towers, Bokkavaripalem, Venkateswara Nagar, 7th Ward of Bhimavaram Town, West Godavari District, Andhra Pradesh. Hence forth known as Guduri Sriranga.

జర్నలిస్టులపై దాడులు ఆపాలి

విశాలాంధ్ర - గణపవరం: దేశవ్యాప్తంగా రోజు రోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగు తున్నాయని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మొండి వైఖరి ఆపాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీయూ డబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు తన్నీడి పెద్ద పుల్లారావు అన్నారు. గురువారం గణపవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సిహెచ్‌యువికె కృష్ణస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలోని ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అన్ని సౌకర్యాలు పునరుద్ధరించా లని కోరారు. గణపవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మూరి హరి శ్రీమన్నారా యణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేదిశగా స్వేచ్ఛ మీడియా చేస్తున్న పనికి అనువైన వాతావరణాన్ని సృష్టించాలని అందుకోసం ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రెటరీ చేబ్రోలు సత్యనారాయణ (ప్రసాద్), సంకు ఉమామహేశ్వరరావు, సిటీ కేబుల్ గోపాల్ రాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సేవ్ జర్నలిజం డే నిర్వహించారు. ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల వృత్తి, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ పలు నినాదాలు చేశారు. అనంతరం ఉంగుటూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముప్పన భుజంగరావు ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ పోతు రాజుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పైడి వెంకట సత్యనారాయణ(పి వి), అర్జా బుల్లి వీరాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: పాత్రికేయు లపై జరుగుతున్న దాడులను అరి కట్టాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూని యన్ (ఐ.జె.యు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఐజేయు, అనుబంధ ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జంగారెడ్డిగూడెంలో పాత్రికేయులు గురువారం 'సేవ్ జర్నలిజం దే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ.జె.యు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణంలోని భగత్ సింగ్ సెంటర్‌లో గల సర్దార్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి సంతాప సూచకంగా మౌనం పాటించి నివాళు లర్పించారు. శ్రీనాథ్ రెడ్డి పత్రికా రంగానికి, సమాజానికి అందించిన సేవలు గుర్తు చేసుకున్నారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, రెవెన్యూ డివిజనల్ అధికారిణి డాక్టర్ ఝాన్సీ రాణికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు డి.వి భాస్కరరావు, డి వి ఎల్ ఎన్ స్వామి, కే వెంకట్, కఠారి సాయిబాబా, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

తణుకులో :షహీద్ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించు కుని ఇండియన్ జర్నలిస్ట్స్ యూని యన్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఎపియుడబ్ల్యూజె తణుకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద సేవ్ జర్నలిజం డే కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ పీఎస్ డి ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు బెల్లంకొండ బుచ్చిబాబు, కొడమంచిలి కృష్ణ, తణుకు ప్రెస్ క్లబ్ నాయకులు టి. దొరబాబు, ఆర్.అనుకుమార్, టి. భాస్కర్, టి. బీవీఎంఎస్ రామ్ కుమార్, కె.రాజా, ఆర్. బద్రి, ఎ.రాంబాబు, డి. శ్రీనివా స్, రాజశేఖర్, ఎంవీ కుమార్, నారాయణ మూర్తి, ఉదయ్ కుమార్, సతీష్, ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేము

విశాలాంధ్ర -నూజివీడు : దేశ స్వాతంత్రోద్యమంలో ఆ తర్వాత దేశ పునర్నిర్మాణంలో ఆర్థిక సామాజిక ఉద్య మాల నిర్వహణలో కమ్యూనిస్టుల త్యాగాలను మరువలేమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు పేర్కొన్నారు. గురువారం నూజివీడు మండ లం వెంకటాద్రి పురంలో అమరవీరుల స్మారక గ్రంథాలయం వద్ద స్వాతంత్ర సమరయోధులు చలసాని రాజగోపాల్ రావు, బొబ్బా వెంకటేశ్వరరావుల 73వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభా ప్రారంభానికి ముందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు ఎర్రజెండాను ఆవిష్కరించగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి ఈమని శేషయ్య భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేశారు. గ్రామ ఎంపీటీసీ దువ్వూరి వెంకయ్య చలసాని రాజగోపాల్ రావు చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం మృత వీరులకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చలసాని రామారావు మాట్లాడుతూ చలసాని రాజగోపాల్ రావు నూజివీడు ప్రాంతంలో స్వాతంత్ర ఉద్యమంలో 1940 దశకంలో పలు ఉద్యమాలలో పాల్గొని లాఠీ దెబ్బలకు గురయ్యారని,పలు సార్లు అరెస్టు చేయబడ్డారని అనంతరం సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా అరెస్టయి కడలూరు, రాజమండ్రి, నూజివీడు జైల్లో శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. అమరవీరుల స్ఫూర్తితో యువతరం వారి ఆశయాల సాధనకు పునరంకి తం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సభలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు ,పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు ,అరసం జిల్లా కార్యదర్శి ఏమని శేషయ్య, అన్నవరం ఎంపీటీసీ దువ్వూరి వెంకయ్య రైతు నాయకులు చలసాని నరేంద్ర, చలసాని సూర్యనారా యణ, గోళ్ళ నాగరాజు, పల్లిపాము ప్రకాశరావు గ్రామస్తులు, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రజా సమస్యలను ప్రతిబింబించేదే అభ్యుదయ సాహిత్యం

విశాలాంధ్ర- నూజివీడు : ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ రచించబడేదే ప్రజా సాహిత్యమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగార్జునసాగర్ ఉద్ఘాటించారు. శ్రీ శోభకృత్ నామ ఉగాది సందర్భంగా నూజివీడు అభ్యు దయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి కళావేదికల ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ జూనియర్ కాలేజీలో బుధవారం జరిగిన ఉగాది కవి సమ్మేళనం, సాహిత్య సంస్కృతిక విభా వరి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని వెంకట రామారావు అధ్యక్షత వహించారు. నాగార్జునసాగర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రదేశంలో అభ్యుదయ సాహిత్య ఉద్యమం 1936 దశకంలో ప్రారంభమైందని ఎన్నో విలువైన సాహిత్య ప్రక్రియలను ప్రజలకు చేరువ చేయడంలో అరసం ప్రముఖ పాత్ర వహించిందని పేర్కొన్నారు. సభాధ్యక్షులు చలసాని రామారావు మాట్లాడుతూ నూజివీడులో ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు అరసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో 17 మంది ప్రముఖ కవులు రచయితలు తమ అభ్యుదయ గీతాలను ఆలపించారు. ప్రతి సంవత్సరం అరసం కృష్ణాజిల్లా మాజి అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ రాచకుళ్ళ నరసింహారావు సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ కవి ఈమని శేషయ్యకు కుటుంబ సభ్యులు ప్రసాద్, సుధా చేతుల మీదగా అందజేశారు. అనంతరం నూజివీడు పట్టణంలోని విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జానపద కూచిపూడి నృత్యాలు, లఘు నాటికలు, ఏకపాత్రాభినయాలు, శ్లోక పటణం, నృత్య గీతాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కుమార్ పబ్లిక్ స్కూల్, త్రివిధ స్కూల్, విజిడం స్కూల్, గౌతమి స్కూల్, సాయి ప్రణీత స్కూల్, సత్యసాయి బాలభారతి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సాహిత్య కళాభిమానులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్‌లో 25 నుండి సంకేత జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం

విశాలాంధ్ర-భీమవరం: ఈ నెల 25 ,26వ తేదీల్లో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సంకేత పేరిట జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు అన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ ఆర్ కె నిశాంత్ వర్మ గురువారం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. కార్యక్రమంలో మెకానికల్ హెడ్ డాక్టర్ కె.బ్రహ్మ రాజు, డాక్టర్ సిహెచ్ రామభద్రిరాజు, విద్యార్థి ప్రతినిధులు త్రివేది, మేఘన, వర్క్ షాప్ ప్రతినిధులుగా దొమ్మేటి తేజ ,హార్టిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో క్రమశిక్షణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దైనందిన జీవితంలో క్రమశిక్షణకు ఆధ్యాత్మికత ఎంతో దోహదపడుతుందని పలువురు పేర్కొన్నారు. శోభక్రుత్ నామ ఉగాది పర్వదిన సందర్భంగా ఏ వి ఆర్ ఎం స్కూల్ వద్ద గల షిరిడి సాయి మందిరంలో ఆధ్యాత్మిక కళాకారులకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ప్రైవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షుడు ఐ. రాజ్ కుమార్, అపోలో, వి.ఎస్.ఎన్.కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీవిద్య, స్వామి, సత్య సాయి సేవ సమితి సభ్యులు సత్యనారాయణ, షిరిడి సాయి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు చింత శ్రీదేవి, ఏవి సీతారామరాజు, జానకి రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి

విశాలాంధ్ర-ఏలూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టడం ద్వారా ప్రజలు తమ అభిమతాన్ని తేటతెల్లం చేశారని, ఇదే కఠోర దీక్షా సంకల్పంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పోరాడాలని టిడిపి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు పవర్ పేట లోని టిడిపి కార్యాలయంలో ఉగాది సంబరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జయ కేతనం ఎగురవేసినందుకు విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సైకో పోవాలి సైకిల్ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు,చోడె వెంకటరత్నం,దాసరి ఆంజనేయులు, పెద్ది బోయిన శివప్రసాద్,నేరుసు గంగరాజు దాకారపు రాజేశ్వరరావు, బెల్లంకొండ కిషోర్ , టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఈనెల 30వ తేదీన భీమవరం టౌన్ హాల్లో పశ్చిమగోదావరి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్, శ్రీవిజ్ఞానవేదిక అధ్వ ర్యంలో కీ.శే. ఎన్ వి ఆర్ దాస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్, మెన్స్ ఫిజిక్ చాంపియన్ షిప్, మిస్టర్ ఆంధ్ర ఛాంపియన్ షిప్ పోటీల బ్రోచర్స్‌ను గురువారం జిల్ల అడిషనల్ ఎస్పీ ఎవి సుబ్బరాజు ఆవిష్కరించి మాట్లాడారు. యువకులంతా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇటువంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాల్లో పాల్గొని తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలన్నారు. నిర్వాహకులు బిక్కిన శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 30న సాయంత్రం 6 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, 11 విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విభాగంలోనూ 6 బహుమతులను అందిస్తున్నామని, చాంపియన్ ఆఫ్ ఛాంపియన్, మోస్ట్ ముస్కులర్ మెన్, బెస్ట్ పోస్టర్ వంటి నగదు అవార్డులను కూడా అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది బిల్డర్స్ ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, జి. పవన్, మహేష్, ఎం.అజయ్, ఎస్ కే బాజ్జీ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ వారసత్వాన్ని యువత అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి గోదావరి జిల్లా పి డి ఎస్ యు కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి సభ కొత్త బస్టాండ్ ప్రక్కన గల అల్లూరు సత్యనారాయణ భవనంలో పిడిఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.మోహన్ అధ్యక్షతన జరిగింది.

ఈ సభకు ముఖ్య అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన చదువులు ప్రజలందరికీ అందుబాటులో లేని కారణంగా పేద ప్రజలు వారి విద్యకు దూరమవుతున్నారని అన్నారు. మాతృభాషా మాధ్యమంలో చదువులు సాగినపుడు మాత్రమే దేశాభివృద్ధి సాగుతుందన్నారు.విద్యారంగంలో సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ చదువుల పేరుతో పాఠశాల, కళాశాల యాజమాన్యాలు పెట్టే ఒత్తిడికి తట్టుకోలేక ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. పాఠశాల విద్యార్థులు మొదలుకొని మెడిసిన్,ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా చనిపోతున్నారన్నారు. నవ యువ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.భాషా గారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు,కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ నిరుద్యోగ సైన్యాన్ని పెంచి పోషిస్తున్నారనీ, మరోవైపు కుల,మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ విద్యార్థి, యువతను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఉమ్మడి ప.గో. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 మంది విద్యార్థులు, యువకులు సభలో పాల్గొన్నారు.సభకు ముందు వసంత మహల్ నుండి జూట్ మిల్లు,ఫైర్ స్టేషన్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు భగత్ సింగ్ కు జోహార్లు చెపుతూ ర్యాలీ,ప్రదర్శన నిర్వహించారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్

విశాలాంధ్ర - గణపవరం: భారత దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాలు చిన్న వయసులో ఉరి కంభం ఎక్కి ప్రాణాలు అర్పించిన అమరవీరుడు భగత్ సింగ్ అని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. గురువారం కళాశాల చరిత్ర శాఖ తరపున షాహిద్ సర్దార్ భగత్ సింగ్ 92 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల చరిత్ర శాఖ అధ్యాపకులు డివివి చిన సత్యనారాయణ మాట్లాడుతూ విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలతో ప్రాణాలు అర్పించిన షాహిద్ సర్దార్ భగత్ సింగ్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, డాక్టర్ టి. అక్కిరాజు, డాక్టర్ కె స్వరూపరాణి, డాక్టర్ జి వెంకటరావు, బి. రమేష్ కుమార్,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-టి.నరసాపురం : టి నరసాపురం పంచాయతీలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో ప్రత్యేక గ్రామ పంచాయితీ పోరాటసమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 49వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎర్ర కాలువ వెలుపలి గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో భుక్యా వేణు, అనుమోలు మురళీ కృష్ణ, కుంజా కిరణ్, మడకం సుబ్బాయమ్మ, షేక్ అమీనా, మడకం కుమారి, వగ్గాల లక్ష్మి, పెట్ల మంగ, తాటి బూషమ్మ, పందు వీరబాద్రుడు తదితరులు పాల్గొన్నారు.

మరుగునపడుతున్న ప్రాచీన కళలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పరిసర ప్రాంతాల్లో ఎన్నో కళలకు సంబంధించి ప్రసిద్ధకళాకారులు ఉన్నప్పటికీ వారి కళలను చూపించేందుకు సరైన అవకాశాలు లేకపోవడంతో ప్రాచీన కళలన్నీ మరుగున పడిపోతున్నాయని, వాటిని బ్రతికించేందుకు సామర్లకోటలో సకల కళా సమాఖ్యకు ఒక ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేయనున్నట్టు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరు దొరబాబు అన్నారు. సకలకళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉగాది కళోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమాఖ్య గౌరవ అధ్యక్షులు దవులూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట కలలకు పెట్టింది పేరుగా పూర్వం నుంచి వస్తుందన్నారు. సామర్లకోట, కాకినాడ ప్రాంతాల నుంచి పాడుతా తీయగా, సరిగమ ప వంటి కార్యక్రమాల్లో పాల్గొని కొందరు సినీ రంగంలో రాణిస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజెస్, గోకిన సునేత్రాదేవి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు సీనియర్ కళాకారులను ప్రముఖ వీరభద్ర జ్యోతిష్యాలయం నిర్వాహకులు చీమల కొండ వీరభద్ర ప్రసాద్, ముఖ్య అతిథులు దొరబాబు, సుబ్బారావు, చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లతో పాటు లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తూరు వీర్రాజు (రాజా), జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్, స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ సుధారాణి, తదితరుల చేతుల మీదుగా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య గౌరవ సలహాదారులు, సినీ దర్శకులు కేబీ ఆనంద్, న్యాయ సలహాదారులు కొర్లమండ వీరభద్రరావు, అధ్యక్షులు బడుగు సీతారామరాజు (బాబి), కార్యదర్శి సేపేని సురేష్, కోశాధికారి అలమంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు సాధించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని నూతన ఆవిష్కరణలవైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి అన్నారు. గురువారం పెదతాడేపల్లి వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న టెక్ యుఫోరియా 2కె23 సాంకేతిక ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని బయటకి తీసేందుకు సాంకేతిక విజ్ఞాన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని సాంకేతికత పరిజ్ఞానం సద్వినియోగం చేసుకుని కాలానుగుణంగా ఉపయోగపడే నూతన అవిష్కరణలు సాధించాలని అన్నారు. కృషి పట్టుదలతో నూతన ఆవిష్కరణలు సాధించడానికి ప్రయత్నిస్తే తప్పనిసరిగా ఫలితం లభిస్తుందన్నారు. విద్యార్థి స్థాయి నుంచే సృజనాత్మకత కలిగి ఉండాలని అన్నారు. కళాశాల ద్వారా అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని ప్రతీ విద్యార్థి సాంకేతిక, క్రీడా రంగాల్లో రాణించాలని కోరారు. సాంకేతిక విజ్ఞాన కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లాలోని సుమారు 25 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ సి. హెచ్. అప్పారావు, టెక్ యుఫోరియా కో ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు, నిటె డీన్ జయరామ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరాశాజనకంగా వర్జీనియా పొగాకు ధరలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణంలోని 1 , 2 పొగాకు వేలం కేంద్రాలలో గురువారం ఉదయం పొగాకు కొనుగోలు ప్రారంభమైంది. రెండు వేలం కేంద్రాల అధికారులు పూజలు నిర్వహించి, వేలాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 1,2వేలం కేంద్రాల నిర్వహణ అధికారులు జే.సురేంద్ర కుమార్,వి.శ్రీహరి మీడియా తో మాట్లాడుతూ మొదటి వేలం కేంద్రానికి 27 పొగాకు బేళ్లు,రెండవ వేలం కేంద్రంలో 99 బేళ్లు వేలానికి వచ్చాయన్నారు.మొత్తం 7 కంపెనీల ప్రతినిధులు మొదటి రోజు వేలంలో పాల్గొన్నారని తెలిపారు.ప్రారంభ రోజు ధర రూ.210 వచ్చిందని ఈ ధర పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పొగాకు పంట వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.ఈ సందర్భంగా పొగాకు రైతు నాయకులు పరిమి రాంబాబు మాట్లాడుతూ గురువారం ప్రారంభమైన పొగాకు వేలం ద్వారా రైతులకు కంపెనీల వద్ద నుండి రూ. 230లు ఆశించామని, మొదటి రోజు రూ.210ల ధర పలకడంతో రైతులు నిరాశ చెందారన్నారు. కౌలు రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. ఈ వేలంలో పొగాకు రైతు సంఘం నాయకులు కరాటం రెడ్డి బాబు , వామిశెట్టి హరిబాబు ,పొగాకు రైతులు,వేలం కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయాలలో హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర -కైకలూరు : స్థానిక కైకలూరు పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయ క్షేత్రంలో శ్రీ శ్యామలాంబ దేవస్థానం హుండీలను ఈరోజు శ్రీయుత తనిఖీ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో మరియు ధర్మకర్తల మండలి సమక్షమున తెరిచే లెక్కించగా మూడు నెలల 20 రోజులకు గాను 2,28,767 రూపాయలు వచ్చింది. హుండీ లెక్కింపు సందర్భంగా భక్తులు ధర్మకర్తల మండలి చైర్మన్ గుర్రం రాంబాబు అర్చకులు సిబ్బంది ఈ హుండీ లెక్కింపులో పాల్గొని ఉన్నారు అలాగునే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కించగా మూడు నెలల 20 రోజులకు 27,245గా వచ్చి ఉన్నది అలానే స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ తెరిచి లెక్కించగా మూడు నెలల 20 రోజులకు గాను 1,31,986 రూపాయలు హుండీ ఆదాయం వచ్చిందని ఒక ప్రకటనలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వి ఎన్ కే.శేఖర్ తెలిపారు.

గవరపేటలో సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం గవరపేట గ్రామంలో గురువారం సీతా రామలక్ష్మణ సమేత హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సహకారంతో ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో హెూమం నిర్వహించారు. హెూమం లో గ్రామ సర్పంచ్ పొలిమేర వెంకటేశ్వరరావు దంపతులతో పాటు పలువురు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా వేదమంత్రోచ్చారణతో మార్మోగింది. శుక్రవారం విగ్రహాలను ప్రతిష్ఠించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళల జీవన విధానం ఆదర్శంగా ఉండాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళల జీవన శైలి ఆదర్శంగా ఉండాలని, దీనికోసం వారు తమ ప్రతిభను పెంపొందించు కోవాలని హోలీ ఫ్యామిలీ సిస్టర్స్ అసోసియేషన్ జాతీయ స్థాయి అధ్యక్షురాలు సిస్టర్ మేరీ అన్నారు. ములగలంపాడులో మహిళా సాధికారిత కార్యక్రమంలో ఈమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన మహిళలు గ్రామాలలో ఉన్నారని, వీరి ప్రతిభ వెలుగులోకి రావాలని, అటువంటప్పుడు సమాజం అభివృద్ధి చెందు తుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడేందుకు మహిళలు ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగంటి రాజేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సందీప్, ఫాదర్ జీవరత్నం, మేరీ మెట్టల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోలీ ఫ్యామిలీ సంస్థ తరపున 15 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం ప్రధాన రహదారి చెంతన వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ వరకు జరుగును అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి, మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. ఆలయం వద్ద ప్రతి రోజు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.

చేపల పెంపక ప్రోత్సాహమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - అనపర్తి : దేశంలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించడమే పిఎం మత్స్య సంపద యోజన పథకం ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఫోర్ వీలర్ లైవ్ ఫిష్ ట్రాన్స్పోర్ట్ వెహికల్,10 ట్యాంకులు, ఆక్సిజన్ సిలిండర్స్ తో రూ.20 లక్షల విలువగల యూనిట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. యూనిట్ ఏర్పాటుచేసిన సింగిడి గోవిందుని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫిషరీస్ అధికారి వి కృష్ణారావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ కె హరీష్, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ముని కాంత్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నేటి యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర - సీతానగరం : పోరాట యోధుడు భగత్ సింగ్ నేటి యువతకు స్ఫూర్తి అని సిపిఐ ఎంఎల్ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు అన్నారు. మండలంలో సీతానగరం బస్ స్టాండ్ సెంటర్లో పలివెల వీరబాబు అధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ పార్టీ ప్రెసిడెంట్ సిద్ది నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, సీతానగరం మండలం ప్రెసిడెంట్ తెలగరపు రమేష్, ఎస్ నాని, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ రంగా శీను, జనసేన పార్టీ నాయకులు బండి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం చాగల్లు పాటమ్మ అమ్మవారి పూరి గుడిసె వద్ద ఉగాది ముగింపు సందర్భంగా గురువారం భక్తుల ఆర్థిక సహకారంతో భారీ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లింగాల శ్రీనివాస శర్మ, కమిటీ సభ్యులు సుమారు 5000 మంది అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

దుర్గాడ శివాలయ గర్భాలయం తాకిన సూర్యకిరణాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలో ప్రసిద్ధిగాంచిన దుర్గాడ శివాలయంలో గురువారం శ్రీ ఉమా రామ లింగేశ్వరుని నేరుగా సూర్యకిరణాలు తాకాయి. ఈ నేపథ్యంలో భానుడి స్పర్శతో గర్భాలయం అంతా దేదీప్యమానంగా సూర్య కిరణ స్పర్శతో ప్రకాశించింది. మార్చి నెలలో, సెప్టెంబర్ నెలలో సంవత్సరానికి రెండు పర్యాయాలు సూర్యాస్తమయ అరుణ కిరణ స్పర్శ రామలింగేశ్వరుడి మీద పడతాయని ఇది రామలింగేశ్వరుని నిదర్శనమని ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు, సేవా సమితి వారు మీడియాకు తెలియజేశారు.

పోలవరం ప్రాజెక్టు ఉరి బిగించొద్దు

ఎఐఎకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక కృష్ణమూర్తి

విశాలాంధ్ర -భీమవరం: శొంఠి రామ్మూర్తి కలల స్వప్నం పోలవరం ప్రాజెక్టు నేటికీ పూర్తి కాకపోవడం శోచనీయమని పాలకుల రాజకీయాలతో, చేతకాని పనులతో పోలవరానికి ఉరి బిగించొద్దని ఆల్ ఇండియా అగ్రగామి కిసాన్ సభ (ఎఐఎకెఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక కృష్ణమూర్తి పాలకులను హెచ్చరించారు. గురువారం భీమవరంలో జరిగిన ఎఐఎకెఎస్ రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును 170 మీటర్లు ఎత్తులో కడితేనే ప్రాజెక్టు లక్ష్యం నెరవేరుతుందని దాన్ని 140 మీటర్లు కద్దామంటున్నారని చేతకాని పాలకులు డిజైన్లు మార్చేసి ఎత్తు తగ్గిస్తే డబ్బంతా వృదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 170 మీటర్లు ఉండాలని బచావత్ ట్రిబ్యునల్ ప్రకటించిందని లంక గుర్తు చేశారు. విభజన హామీల్లో కేంద్రమే పోలవరం పూర్తి చేయాలని స్పష్టం గా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని పూర్తిగా నష్టపోతే ఎకరాకు లక్ష రూపాయలు, పాక్షికంగా దెబ్బ తింటే ఏభై వేలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దండు శ్రీనివాసరాజు, కనుమూరి వెంకటపతిరాజు, పలు జిల్లాల నుంచి విచ్చేసిన రాష్ట్ర సమితి సభ్యులు బి.రామచంద్రరాజు, రాజునాయుడు, ప్రసాదరాజు, ఎ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - రాజానగరం : స్వాతంత్ర్యపోరాట సమయంలో తెల్లదొరలకు ఎదురొడ్డి, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తన దేశ భక్తిని చాటి చెప్పిన భగత్ సింగ్ వంటి మహనీయులను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు జన్నుపల్లి సత్తిబాబు అన్నారు.నౌజవాన్ భారత్ సభ వ్యవస్థాపకులు స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమకారుడైన భగత్ సింగ్ సుఖదేవ్ రాజుగురు 92వ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని సూర్యారావు పేటలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు వరుకుర్తి వీరలక్ష్మి, తుమ్మల కళావతి, నక్క లక్ష్మి, గొన్నూరు లక్ష్మి, తోటకూర బేబీ, మార్గాని సత్యవతి, తామరల గౌరీ, నక్క సత్యవేణి, బిల్లకుర్తి జగదంబ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ రహిత సమాజం కోసం యువత పోరాడాలి

విశాలాంధ్ర - పెదపూడి : దేశంలోని యువత ముందుకొచ్చి భగత్ సింగ్ స్ఫూర్తితో అసమానతలకు వ్యతిరేకంగా దోపిడి రహిత సమాజంకోసం పోరాడాలని ఏపీఆర్సీఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు పిలుపునిచ్చారు. పెదపూడిలోని కైకవోలు సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఏపీఆర్సీఎస్) డివిజన్ కమిటీ అధ్వర్యంలో షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రాజబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మడికి సత్యం. జిల్లా నాయకుడు ఎల్లే. సత్తిబాబు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజగురు, సుఖ్ దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్య దోపిడికి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి, ఉరికొయ్యలను ముద్దాడి ప్రాణాలను అర్పించిన మహనీయులు అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం(స్త్రీవిముక్తి) జిల్లా కన్వీనర్ వల్లమూరి మంగాదేవి, డివిజన్ నాయకుడు స్వయంవరపు అప్పలస్వామి, వల్లూరి సత్తిబాబు, శ్రీను, నాని, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

విశాలాంధ్ర - అమలాపురం : భారత దేశ స్వేచ్ఛ స్వతంత్రం కోసం తన సమాజం కోసం ఉద్యమించి ఆంగ్లేయుల దుర్మార్గపు పాలనలో నవ్వుతూ ఉరికంబాన్ని ఎక్కిన సాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లను స్ఫూర్తిగా తీసుకుని నేటి కాలంలో జరుగుతున్న అవినీతి అన్యాయాలకు, కుల మతోన్మాదాలకు వ్యతిరేకంగా విద్యార్థులు యువత ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు పిలుపునిచ్చారు. భారత స్వతంత్ర ఉద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో క్యాండిల్ ప్రదర్శన జరిపి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు పొలమూరి మోహన్ బాబు, ప్రజా సంఘాల నాయకులు బొంతు రమణ, ఎం శ్రీను, శెట్టి బత్తుల తులసిరావు, ఉడుము కిషోర్, గంటి శ్రీకాంత్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాస్టర్ పై అగ్రకులాల దాడి అమానుషం

విశాలాంధ్ర-ఉండి: దళిత కుటుంబ పాస్టర్ పై అగ్రకులాల దాడి అమానుషం అని ఎఫ్ ఎఫ్ సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ పీటర్ పుట్ట, వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ అన్నారు. చెరుకువాడ గ్రామంలో చర్చి నిర్మాణం పై అగ్రకులస్తులు దాడి చేసి అడ్డుపడడంతో క్రిస్టియన్ ఫెడరేషన్ గురువారం ఉండి మండల తహసిల్దార్ కార్యాలయంలో, తహసిల్దార్ ఎం. రవీంద్ర కుమార్ కు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం పీటర్ పుట్ట, ఇస్మాయిల్ విలేకరులతో మాట్లాడుతూ ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో సుమారు 20 సంవత్సరాల నుండి పాస్టర్ హేమ కుమార్ అతని కుటుంబం జీవనం కొనసాగిస్తూ చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ చర్చి శిథిలావస్థకు చేరడంతో రెండు సంవత్సరాల క్రితం చర్చి నిర్మాణాన్ని ప్రారంభించారని కరోనా నేపథ్యంలో చర్చి నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. అనంతరం తిరిగి ఇటీవల కాలంలో చర్చి నిర్మాణ పనులు ప్రారంభించగా అక్కడ నివసిస్తున్న అగ్రకులాల వారు హేమకుమార్ కుటుంబం పై దాడికి విఫల యత్నం చేశారన్నారు. కొందరు యువకులు ఇంటి చుట్టూ ద్విచక్ర వాహనాలతో హారన్ లు వేసుకుంటూ, కేకలు వేస్తూ హేమకుమార్ కుటుంబాన్ని భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. క్రైస్తవులు అగ్రకులాల మధ్య నివాసం ఉండకూడదని వివక్షత చూపిస్తూ వేధించడం మొదలు పెట్టారని ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తహసిల్దార్ కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా ప్రెసిడెంట్ స్టాన్లీ థామస్, పొలిటికల్ ప్రెసిడెంట్ రాజేష్ ఖన్నా, జిల్లా సెక్రటరీ యేవేలు రాజు, ఏబిసిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ రాజారావు, మత్తే రాజ్ కుమార్,ఉండి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు తదితరులు ఉన్నారు.

విశ్వాసం కోల్పోయిన జగన్

విశాలాంధ్ర-చాట్రాయి: ముఖ్యమంత్రి జగన్ క్షణక్షణం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని టిడిపి ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పంచుమర్తి అనురాధ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగాపంచుమర్తి అనురాధ విజయంసాధించారని తెలియడంతో మండల కేంద్రమైన చాట్రాయి సెంటర్లో టిడిపి శ్రేణులు టపాసులు పేల్చుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బసవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సొంత వాళ్ళ కోల్పోయారని తల్లి చెల్లి సొంత బాబాయ్ అందరినీ వాడుకుని వదిలేస్తుంటే సొంత పార్టీ ఎమ్మెల్యేలు పట్టభద్రులు అందరి విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. ఏ క్షణంలో సాధారణ ఎన్నికలు జరిగినా జగన్ ఓటమి ఖాయం అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల హనుమంతరావు ,తోటకూర వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-కాళ్ళ: సిపిఎం కాళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి జరిగింది కాళ్ల బస్టాండ్ సెంట్రల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలను తుసప్రాయంగా అర్పించారని ఈరోజు యావత్తు ఇవతలు యువకులు భగత్ సింగ్ ఆశయాల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈరోజు భారతదేశ ప్రమాదంలో ఉందని దేశ సంపదను కేంద్ర ప్రభుత్వం ఒక్కరిద్దరికి దోశ పెడుతుందని విమర్శించారు దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజల మీద ఉందని యావత్ ప్రధానికం భగత్ సింగ్ ఆశయ సాధనలో భారతదేశాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మండా సూరిబాబు, తిరుమణి శ్రీను, పుట్టబోతుల మధు నిమ్మల అంజి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల వర్ధంతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయములో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల వర్ధంతిని పురస్కరించుకొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నాతి బుజ్జి మాట్లాడుతూ భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన ఈ ముగ్గురు యోధులను నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఉరికంబం ఎక్కించిందని, చిన్న వయసులోనే వీరు ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని మరియు దేశానికి స్వాతంత్రము తేవడానికి పోరాడి అమరులైన వారిలో భగత్ సింగ్, సుఖ్ దేవ్, మరియు రాజ్ గురులు ఎప్పటికీ ప్రత్యేకమే అని కొనియాడారు. ఈ కార్యక్రమములో వసంతవాడ సర్పంచ్ గాదిరాజు రామకృష్ణం రాజు, పరిపాలనాధికారి టివి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.